# గ్రామీణాభివృద్ధి శాఖ – ఇందిరాక్రాంతిపథం

# భూమి విభాగం

# యువతీ,యువకులకు భూమిపై అవగాహన కార్యక్రమం



**ALL POWERS ARE WITHIN YOU- YOU CAN DO ANYTHING AND EVERYTHING**

## తెలుసుకో నేస్తమా: మన భూమి-మన హక్కు

" ప్రపంచంలో భూమి అత్యంత విలువైనది. ఎందుకంటే, అదొక్కటే ప్రపంచంలో శాశ్వత మైనది మరియు బ్రతకడానికి ఆసరా ఇచ్చేది"

గ్రామాలలో భూమి అనేది కేవలం ఆర్థిక వనరు మాత్రమేకాదు, భూమి అంటే హోదాకు చిహ్నం, భూమి అంటే ఆత్మగౌరవం, భూమి ఉంటేమానసిక ధైర్యం, భూమి ఉంటే ఆధికారం. భూమి సహజ వనరు – పెరగదు కాబట్టి దాని విలువ ఎక్కువ. నికరమైన జీవనోపాధి వనరు కావడంతో పాటు, వ్యక్తి హోదాను, అంతస్తునునిర్ణయిస్తుంది.కాబట్టి నేడు యువత తమకున్న భూముల పైన భూమి సమస్యలపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో అవసరం.

" మీకు భూమి ఉందా? మీ భూమి హక్కులు తెలుసుకోండి. "
మీలో చాలా మందికి భూమి ఉంది, మీ భూమి సురక్షితంగా ఉందా?
మీ భూమికి పాస్ బుక్ ఉందా? మీ భూమి మీరే దున్నుకుంటున్నారా?
మీ భూమికి సంబంధించి అడంగల్ / పహాణి తో మీ పేరు నమోదు అయి వుందా?

## యువత - భూమికి సంబంధించి తెలుసుకోవలసిన ముఖ్యమైన విషయాలు

మీకు మీ తాతతండ్రుల నుంచి స్వంత భూమి వారసత్వంగా వచ్చి ఉండవచ్చు, కొంత భూమి కొనుక్కుని ఉండవచ్చు. మీలో కొంత మందికి చాలా కాలం క్రితం మీ కుటుంబాలు గ్రామానికి అందించిన సేవలకు గాను బహుమతిగా వచ్చిన ఇనాం భూములు ఉండవచ్చు. మరి కొంతమందికి ప్రభుత్వం ఇచ్చిన డికెటి పట్టా/లావుణి పట్టా భూమి ఉండవచ్చు. మీలో కొంత మంది ఎలాంటి హక్కు లేకుండా భూమి దున్ను కుంటూ ఉండి ఉండవచ్చు. కనుక మీకు సురక్షితమైన భూమి హక్కు ఉంది అని చెప్పాలంటే ఏం ఉండాలి?

### మీ భూమి సురక్షితంగా ఉందని ఎప్పుడు చెప్పవచ్చో తెలుసా?

- మీ చేతిలో మీ భూమికి సంబంధించిన హక్కు పత్రాలు ఉన్నప్పుడు
- మీ భూమి మీ స్వాధీనం/అనుభవం లోనే ఉన్నప్పుడు
- అన్ని కీలకమైన రెవెన్యూ రికార్డులలో మీ పేరు నమోదు అయినప్పుడు

ఈ మూడూ మీ సురక్షితమైన భూమి హక్కుకు కీలకమైనవి. ఇందులో ఏ అంశానికి సంబంధించి మీకు సమస్య ఉన్నా,రెవెన్యూ అధికారులను పరిష్కరించమని కోరవచ్చు. ఇవే కాకుండా ఈ క్రింది భూమి సమస్యలు కూడ ఉండవచ్చు.

- ప్రభుత్వం మీకు పట్టా ఇచ్చి ఉండి. మీకు భూమి స్వాధీనం చెయ్యలేదు.
- మీరు చాలా ఏళ్ల నుంచి భూమి దున్నుకుంటున్నారు, ఇంకా పట్టా కాలేదు.
- మీరు సాదా కాగితాలపై భూమి కొన్నార. రికార్డు లో మీ పేరు రాలేదు.
- మీ భూమికి పాస్ బుక్ / టైటిల్ డీడ్ ఇంకా ఇవ్వలేదు.
- మీ రిజిష్టర్ చేయించుకున్న భూమి ఇంకా రికార్డుల్లో ఆమలు కాలేదు.
- మీ ఇనాం భూమి సెటిల్ కాలేదు.
- మీ భూమి కోర్టు కేసులో ఉంది. మొదలైనవి

## రెవెన్యూ రికార్డులలో మీ పేరు ఎందుకు ఉండాలి?-భూమికి సంబంధించిన పత్రాలు / పాస్ బుక్ లు ఎందుకు అవసరం?

- మీ భూమిని వివిధ ప్రభుత్వ కార్యక్రమాల క్రింద అభివృద్ధి చేసుకోవడానికి
- బ్యాంకుల నుంచి పంట ఋణాలు పొందడానికి
- ప్రభుత్వం ఇచ్చే ఇతర ప్రయోజనాలు పొందడానికి
- ఒకవేళ మీ భూమి కనుక ప్రభుత్వం ప్రజా ప్రయోజనాల కోసం సేకరిస్తే దానికిసంబంధించిన, నష్టపరిహారం, ఇతర ప్రయోజనాలు మీకు సక్రమంగా రావడానికి

## ఇందిర క్రాంతి పథం సహకారం....

పేదల, ముఖ్యంగా ఎస్.సి/ ఎస్.టిల భూ సమస్యలను పరిష్కరింప చెయ్యడానికి ఇందిరా క్రాంతి పథం లోని భూ విభాగంలో పని చేస్తున్న పారాలీగల్స్ మరియు కమ్యూనిటి సర్వేయర్లు ప్రతి రెవెన్యూ గ్రామం లోని భూ సమస్యలను గుర్తిస్తారు.భూ సమస్యలతో బాధపడుతున్న కుటుంబాల నుంచి అర్జీలను, సంబంధిత సమస్యకు చెందిన పత్రాలను సేకరిస్తారు. ఐ.కె.పి గ్రామ, మండల సమాఖ్యలు ఈ అర్జీలను, సంబంధిత పత్రాలను రెవెన్యూ అధికారులకు సమర్పిస్తాయి. సమస్య పరిష్కారమయ్యే వరకూ కృషి చేస్తారు.

## మీరు ఎస్.సి / ఎస్.టి అయితే

- మీకు హక్కు ఉన్న భూములు, పట్టా లేకుండా మీ అనుభవంలో ఉన్న భూముల వివరాలు అన్ని ఐ.కె.పి భూమి విభాగం ఎస్.సి / ఎస్.టి ల్యాండ్ ఇన్వెంటరీ ద్వారా సేకరించడం జరిగినది.
- మీ భూముల వివరాలన్నీ http://www.serp.ap.gov.in/BHOOMI/ వెబ్‌సైట్ లో ఉంచడం జరిగినది. మరియు ఇన్వెంటరీలో గుర్తించిన సమస్యలను గ్రామ మండల సమాఖ్యల ద్వారా పరిష్కారం కొరకు రెవెన్యూ సదస్సులలో తహశీల్దార్ గారికి, ధరఖాస్తు చేయించి పరిష్కరించడం చాలా వరకు జరిగినది.
- మీ భూముల మీద అభివృద్ధి పనులు అవసరమైతే వాటిని ఉపాధి హామీ పథకంలో చేర్చడం జరిగింది. కనుక మీ భూములు ఇ.జి.ఎస్ పనుల జాబితాలో నమోదు అయ్యాయా, లేదా అనేది మీ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ నుంచి తెలుసుకోండి.ఒక వేళ మీ భూములు పనుల జాబితాలో లేకపోతే మీ మండల పారాలీగల్/కమ్యూనిటి సర్వేయర్ల సహాయంతో ఎం.పి.డి.ఓ(మండల పరిషత్) ఆఫీసులో దరఖాస్తు పెట్టాలి.

## భూ సమస్యల పరిష్కారం కోసం ఎవరిని సంప్రదించాలి?....

మీకు గాని, మీ గ్రామంలో ఎవరికైనా గానీ భూ సమస్యలు ఉంటే మీ దగ్గరలో వున్న ఈ క్రింది సభ్యులలో ఎవరినైనా సంప్రదించవచ్చు

1) మీ గ్రామ రెవెన్యూ అధికారిని
2) తహిశీల్దారు

## ఇందిరా క్రాంతి పథం భూవిభాగము ద్వారా ఈక్రింది వారు మీకు సేవలు అందిస్తున్నారు.

**జిల్లాస్థాయి:** 1.అదనపు ప్రాజెక్టు డైరక్టరు (భూమి)-(డిప్యూటి కలెక్టరు స్థాయి)

లేదా

డిస్ట్రిక్టు ప్రాజెక్టు మానేజర్ (భూమి) - (తహిశీల్దారు స్థాయి)

2.లీగల్ కో ఆర్డినేటర్ (అడ్వకేట్)

3.లాండ్ మానేజర్ (తహిశీల్దారు లేదా ఆపైస్థాయి రిటైర్డు రెవెన్యూ ఉద్యోగి)

4.జిల్లా సమాఖ్య భూమి సబ్ కమిటి సభ్యులు

**మండలస్థాయి:**

1.పారాలీగల్/కమ్యునిటి సర్వేయర్‌ను

2.మండల సమాఖ్య భూమి సబ్ కమిటి సభ్యులు.

**గ్రామస్థాయి:**

1.గ్రామ సమాఖ్య భూమి సబ్ కమిటి సభ్యులు.

మీ భూమి సమస్యలను ఫోన్ ద్వారా కూడ రిజిష్టర్ చేసుకోవచ్చు సంప్రదించవలిసిన ఫోన్ నెంబర్లు
గ్రామీణాభివృద్ధి శాఖ టోల్ ఫ్రీ నెంబరు-18002004455 (అన్ని మొబైల్ నెట్ వర్క్ వినియోగదారులకు)
మరియు-155321(బి.ఎస్.ఎన్.ఎల్ మొబైల్ వినియోగదారులకు మాత్రమే)

" మన హక్కులు తెలుసుకుందాం మన భూములు కాపాడుకుందాం,
యువతా మేలుకో, భూమి హక్కులు తెలుసుకో"

******